సాక్షి
రంగారెడ్డి
గురువారం । 7 । మార్చి । 2024



'ధరణి'తో సమస్యలు
ధరణి పోర్టల్‌తో రైతుల సమస్యలు మరింత పెరిగాయని ధరణి కమిటీ సభ్యుడు ఎం.కోదండరెడ్డి అన్నారు. 8లో▸



మొక్కజొన్నలో గంజాయి
మొక్కజొన్న పంటలో గంజాయి మొక్కలు సాగుచేసిన వ్యవసాయ క్షేత్రంలో ఎస్‌ఓటీ పోలీసులు దాడులు నిర్వహించారు. 8లో▸



రక్షణ కల్పించండి
సీలింగ్ భూములను ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్న వారి నుంచి భూములను కాపాడాలని రైతులు కోరారు. 8లో▸

న్యూస్‌రీల్

ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో నగరవాసి మృతి

- పాతబస్తీకి చెందిన అఫ్సాన్ చనిపోయినట్టు ధ్రువీకరణ
- రష్యాలోని భారత రాయబారి కార్యాలయం నుంచి సమాచారం

సాక్షి, సిటీబ్యూరో: ఉపాధి, అధిక వేతనం ఆశ..ఏజెంట్ల మోసం కారణంగా పాతబస్తీకి చెందిన ఓ యువకుడు రష్యాలో మృత్యువాత పడ్డాడు. బజార్‌ఘాట్‌కు చెందిన మహ్మద్ అఫ్సాన్ ఉద్యోగం కోసం రష్యాకు వెళ్లగా.. ఏజెంట్ల చేతిలో మోసపోయి రష్యాలోని పుతిన్ ప్రైవేట్ సైన్యంలో చేరాల్సి వచ్చింది. ఇతను ఉక్రెయిన్‌తో యుద్ధంలో పాల్గొని అక్కడే అసువులు బాశాడు. ఈమేరకు రష్యాలోని భారతీయ రాయబారి కార్యాలయానికి సమాచారం అందింది. వారు బుధవారం అఫ్సాన్ సోదరుడు ఇమ్రాన్‌కు ఫోన్ చేసి ఈ విషయం తెలిపారు. దీంతో బజార్‌ఘాట్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా అఫ్సాన్ దీన స్థితిని వివరించి కాపాడాలని ఇక్కడి ప్రభుత్వానికి విన్నవించినా ఫలితం లేకపోవడంతోనే తన సోదరుడు చనిపోయాడని ఇమ్రాన్ ఆవేదన వ్యక్తం చేశాడు. నారాయణ్‌పేట్‌కు చెందిన మహ్మద్ సుఫియాన్ అనే మరో యువకుడు ఉక్రెయిన్ యుద్ధంలో చిక్కుకుపోయాడని, కనీసం అతడినైనా కాపాడాలని ఇమ్రాన్ విజ్ఞప్తి చేశాడు. ఆయన ఇక్కడ సాక్షి ప్రతినిధితో మాట్లాడుతూ తన సోదరుడిని బాబా బ్లాక్స్ కంపెనీ ఉద్యోగంలోకి తీసుకుందని, ఆ సంస్థ దుబాయ్, ఢిల్లీ, ముంబైలో కార్యాలయాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భారత్ నుంచి వెళ్లిన వారికి ఆర్మీ హెల్పర్‌గా ఉద్యోగం ఇప్పిస్తామని ఏజెంట్లు చెప్పారని, చివరికి వారిని సైన్యంలోకి చేర్చి ఉక్రెయిన్ సరిహద్దుల్లో మోహరించినట్లు వివరించారు.

జాతీయ స్థాయి సెపక్‌తక్రా పోటీలకు శివకుమార్



ఇబ్రహీంపట్నం రూరల్: జాతీయ స్థాయి సెపక్‌తక్రా పోటీలకు ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి శివకుమార్ ఎంపికయ్యాడు. ఈ నెల 17 నుంచి 21వరకు రాయలసీమ యూనివర్సిటీ కర్నూల్‌లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో శివకుమార్ పాల్గొననున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.ప్రభు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5,6న గోషామహల్ పోలీస్ గ్రౌండ్‌లో ఉస్మానియా వర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాల విద్యార్థులకు సెలక్షన్స్ ట్రయల్స్ నిర్వహించారు. ఈ పోటీల్లో కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థి శివకుమార్ రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు.

రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్

జిల్లా వ్యవసాయాధికారి గీతారెడ్డి



మొయినాబాద్ రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టమ్‌ను పరిశీలిస్తున్న గీతారెడ్డి

మొయినాబాద్: రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు రైతువేదికల్లో ప్రభుత్వం వీడియో కాన్ఫరెన్స్‌లను ఏర్పాటు చేసిందని జిల్లా వ్యవసాయాధికారి గీతారెడ్డి అన్నారు. బుధవారం ఆమె మొయినాబాద్ రైతువేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సిస్టమ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా గీతారెడ్డి మాట్లాడుతూ.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు, సలహాలను తెలియజేయవచ్చొన్నారు. రైతులు పంటలకు సంబంధించిన సమస్యలు, ఇబ్బందులను అధికారులు, శాస్త్రవేత్తల దృష్టికి తీసుకెళ్ల వచ్చన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాగమ్మ, ఏఈఓలు సునీల్, కుమార్ తదితరులు ఉన్నారు.

మహిళా సంక్షేమానికి కేంద్రం ప్రాధాన్యం

బీజేపీ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి

శంకర్‌పల్లి: మహిళా సంక్షేమానికి బీజేపీ ప్రాధాన్యత ఇస్తుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి అన్నారు. నారీ శక్తి అభినందన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని మహాలింగపురం గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మహిళా స్వశక్తి సంఘాల అభివృద్ధి, వారి సంక్షేమానికి ప్రత్యేక పథకాలను తీసుకువస్తోదన్నారు. మహిళల దీవెనలతో బీజేపీ ప్రభుత్వం అన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రకాశ్, చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఆమే.. వరం

సరూర్‌నగర్ డివిజన్ పరిధి డాక్టర్స్‌కాలనీ కమ్యూనిటీహాల్‌లో మహిళా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సందడి చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. మహిళ మానవ జాతికి వరమన్నారు.

– హుడాకాంప్లెక్స్

పాడి రైతుకు అందని ప్రోత్సాహం

నాలుగేళ్లుగా నగదు కోసం ఎదురుచూపులు

- ప్రభుత్వ డెయిరీకి పాలు పోసేందుకు నిరాసక్తత
- లాలాపేట్ విజయ డెయిరీ ఎదుట ఆందోళన



పాల సేకరణ కేంద్రం ఎదుట పాడి రైతుల ఆందోళన

సాక్షి, రంగారెడ్డిజిల్లా: ప్రభుత్వ డెయిరీలకు పాలు పోసిన పాడి రైతులకు పరేషాన్ తప్పడం లేదు. లీటరుకు రూ.4 చెల్లించే నగదు ప్రోత్సాహాన్ని నాలుగేళ్లుగా నిలిపివేడయంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. బహిరంగ మార్కెట్లో దాణా, ఎండుగడ్డి ధరలు భగ్గుమంటుండడం, బహిరంగ మార్కెట్‌తో పోలిస్తే పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య చెల్లింపులు తక్కువగా ఉండడంతో పాడి రైతులకు నష్టాలను తెచ్చిపెడుతోంది. ప్రభుత్వం తమకు బకాయి పడిన ప్రోత్సాహకాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు బుధవారం విజయ డెయిరీ ఎదుట ఆందోళనకు దిగడం గమనార్హం.

వెన్నశాతాన్ని బట్టే ధర

మారుమూల గ్రామాల రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ఉండేందుకు ప్రభుత్వం జిల్లాలో ఒక డెయిరీ, మరొక శీతలీకరణ కేంద్రం సహా 12 మినీ శీతలీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసింది. వీటి ద్వారా 309 గ్రామాల నుంచి రోజుకు సగటున 84,429 లీటర్ల పాలసేకరణ జరుగుతోంది. రైతులు పోసిన పాలకు వెన్న శాతాన్ని బట్టి ధర నిర్ణయిస్తారు. గేదె పాలకు కనిష్ఠంగా వెన్నశాతం 5 ఉన్న లీటరు పాలకు రూ.40.05, వెన్న శాతం పది ఉంటే రూ.80.10 చెల్లిస్తుంది. ఆవుపాలకు వెన్నశాతం కనిష్ఠంగా మూడు శాతం ఉంటే రూ.40.25 చొప్పున, 4.9 శాతం ఉంటే రూ.46.90 చొప్పున చెల్లిస్తుంది.

డిమాండ్‌కు సరఫరాకు మధ్య భారీ వ్యత్యాసం

గ్రేటర్ వాసుల అవసరాలు తీర్చాలంటే రోజుకు సగటున 25 లక్షల లీటర్ల పాలు అవసరం కాగా, ప్రభుత్వ డెయిరీలు ఐదు లక్షల లీటర్లకు మించి సరఫరా చేయడం లేదు. సరిహద్దు రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ప్రస్తుతం ఎండలు భగ్గున మండుతుండటం, పశువులకు పచ్చి మేత ఆశించిన స్థాయిలో లభించక పోవడంతో పాల దిగుబడి గణనీయంగా తగ్గింది. డిమాండ్‌కు సరఫరాకు మధ్య భారీ వ్యత్యాసం నమోదువుతుండటంతో పాల వ్యాపారులు అడ్డదారులు తొక్కుతున్నారు. కృత్రిమ పాలను తయారు చేసి, గేదే పాలుగా నమ్మించి కొనుగోలుదారులను మోసం చేస్తున్నారు.

రూ.36 కోట్లకుపైగా బకాయి

డెయిరీకి పాలు పోస్తున్న పాడి రైతులకు ప్రతి పదిహేను రోజులకు ఒకసారి బిల్లులను చెల్లించాల్సి ఉంటుంది. విజయ పాడి రైతులకు తెలంగాణ ప్రభుత్వం 2014 నవంబర్ 1న లీటర్‌కు రూ.4 చొప్పున నగదు ప్రోత్సాహకం ప్రకటించింది. 12,621 మంది రైతులు లబ్ధి పొందుతున్నారు. కాగా 2020 ఏప్రిల్ నుంచి ఈ చెల్లింపులు నిలిపి వేసింది. దీంతో అప్పటి నుంచి రైతులకు ఎదురు చూపులు తప్పడం లేదు. ఇలా జిల్లా రైతులకు ప్రభుత్వం రూ.36 కోట్లకు పైగా బకాయి పడింది.

పాల సేకరణ వివరాలు

పాల శీతల కేంద్రాలు	నిల్వ సామర్థ్యం (లీటర్లలో)	పాల సేకరణ
కడ్తాల్	40 వేలు	22,007 లీటర్లు
షాద్‌నగర్	32 వేలు	13,150 లీటర్లు
చల్లంపల్లి	5 వేలు	7,170 లీటర్లు
చంద్రధన	5 వేలు	5,111 లీటర్లు
మాడ్గుల	5 వేలు	6,750 లీటర్లు
మన్నెగూడ	వేయి లీటర్లు	534 లీటర్లు
జైతారం	వేయి లీటర్లు	2,444 లీటర్లు
కొందుర్గు	8 వేలు	8,190 లీటర్లు
కేశంపేట్	500	2,350 లీటర్లు
ఎక్లాస్‌ఖాన్‌పేట్	3 వేలు	1,600 లీటర్లు
పిల్లలగూడ	వేయి లీటర్లు	2,450లీటర్లు
షాబాద్	5 వేలు	2,400లీటర్లు
వికారాబాద్	పది వేలు	4,600లీటర్లు
పాలమాకుల	పది వేలు	5,100లీటర్లు

ప్రోత్సాహకం అందడం లేదు



రెండు పూటల కలిపి రోజుకు 50 లీటర్ల పాలను విజయ డెయిరీకి పోస్తుంటాం. గడ్డి ధరలు, దాణా ధరలు భారీగా పెరగడంతో పశువులను సాకడం ఇబ్బందిగా మారింది. ప్రభుత్వం పాడి రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలి. మూడేళ్లుగా సుమారు రూ.రెండు లక్షలకు పైగా ప్రోత్సాహక డబ్బులు రావాల్సి ఉంది. 20 పాడి ఆవులను పోషిస్తూ ఉపాధి పొందుతున్నాం. దూర ప్రాంతాల నుంచి ఎండు గడ్డి కొనుగోలు చేస్తున్నాం. ప్రభుత్వం వెంటనే పోత్సాహక నగదు విడుదల చేసి ఆదుకోవాలి.

– జగన్ నాయక్, పాడిరైతు, టాకురాజుగూడ

పోషణ భారం



17 పాడి ఆవులను పోషించుకుంటూ ఉపాధి పొందుతున్నాం. దాణా, పశుగ్రాసం కొనుగోలు భారంగా మారింది. ప్రభుత్వం సకాలంలో నగదు ప్రోత్సాహకం ఇవ్వక పోవడంతో ఇబ్బంది పడుతున్నాం. మూడేళ్లుగా సుమారు రూ.లక్షన్నరకు పైగా బకాయి రావాల్సి ఉంది. ప్రభుత్వం రైతుల ఇబ్బందులపై దృష్టి సారించి నగదు ప్రోత్సాహకం విడుదల చేయాలి.

– గురిగళ్ల లక్ష్మయ్య, పాడిరైతు, కడ్తాల్



ధర్నాలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి

ఫ్రీ ఎల్‌ఆర్‌ఎస్ కోసం ధర్నా

- మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించిన బీఆర్‌ఎస్ శ్రేణులు
- కాంగ్రెస్ నాయకుల మాటలు సిగ్గుచేటు: మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి

బడంగ్‌పేట్: ఉచిత క్రమబద్ధీకరణ చేస్తామంటూ ఉత్తి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక మార్చి 31 వరకు డబ్బులు చెల్లించాలనడం సరికాదని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి ధ్వజమెత్తారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు బుధవారం బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే మాటమార్చడం సిగ్గుచేటు అన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ కట్టవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచితంగా భూ ములను క్రమబద్ధీకరిస్తామని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అన్నాడని గుర్తు చేశారు. ఇప్పుడు ఎల్‌ఆర్‌ఎస్ గడువు విధించడం ఏమిటని ప్రశ్నించారు. ఎల్‌ఆర్‌ఎస్ పేరిట ప్రజలనుంచి రూ.20 వేల కోట్లు దోచుకునేందుకు ప్రభుత్వం సిద్ధమయిందని విమర్శించారు. ఫ్రీ ఎల్‌ఆర్‌ఎస్‌గా మార్చేంత వరకు ధర్నాలు చేస్తూనే ఉంటామన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి

తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి

తుర్కయంజాల్: మున్సిపల్ పరిధిలోని వ్యాపారస్తులంతా ట్రేడ్ లైసెన్స్ తప్పక తీసుకుని పుర అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ బి.సత్యనారాయణ రెడ్డి కోరారు. 2023–24 సంవత్సరంలో లైసెన్స్‌లు తీసుకున్నవారు 2024–25 ఆర్థిక సంవత్సరానికి మార్చి 31లోపు రెన్యువల్ చేసుకోవాలన్నారు. లేదంటే 25 శాతం జరిమానా ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఈఈ హరీశ్, మున్సిపల్ సిబ్బంది భానుమతి, రోజా తదితరులు పాల్గొన్నారు.



వ్యాపారస్తుడికి ట్రేడ్ లైసెన్స్ అందజేస్తున్న మున్సిపల్ సిబ్బంది

మహిమాన్వితుడు.. మహేశ్వరుడు

నేటి నుంచి శివగంగ రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ సభ్యులు



విద్యుత్ దీపాలతో కాంతులీనుతున్న శివగంగ రాజరాజేశ్వర ఆలయం

మహేశ్వరం: మహేశ్వరం శివగంగ రాజరాజేశ్వర స్వామి ఆలయం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబు అయింది. గురువారం నుంచి ఈ నెల 11వరకు వరకు ఉత్సవాలు జరగనున్నాయి. జిల్లాలోని శైవ క్షేత్రాల్లో ప్రసిద్ధమైనది శివగంగ రాజరాజేశ్వర ఆలయం. ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటికే ఆలయ కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేశారు. ఇక్కడ స్వామి వా రి ప్రధాన ఆలయం చుట్టూ 16 ఉప ఆలయాలుంటాయి. మహబూబ్‌నగర్, హైదరాబాద్, వికారాబాద్, మేడ్చల్ జిల్లాలతో పాటుగా రాష్ట్రం నలుమూల నుంచి భక్తులు పోటెత్తుతారు.

ఆలయ నిర్మాణం మరింత ప్రత్యేకం

కాకతీయు కాలంలో నిర్మించిన రాజరాజేశ్వర స్వామి ఆలయంతో ఈ గ్రామానికి మహేశ్వరం అనే పేరు వచ్చినట్లు చరిత్ర చెబుతోంది. మహేశ్వరం ముఖ ద్వారంలో శివగంగలో కొలువుదీరిన ఈ ఆలయం భక్తులను కట్టిపడేస్తుంది. ఆలయ నిర్మాణం పద్మాకారంలో ఉంటుంది. గంగ మధ్యలో ప్రధాన ఆలయం రెండు అంతస్తుల్లో నిర్మిస్తారు. కింది అంతస్తులో అమ్మవారు..పై అంతస్తులో స్వామి వారు కొలువుదీరారు. కోనేటి చుట్టూ ఉన్న 16 ఉప ఆలయాలు పద్మరేకుల్లా దర్శనమిస్తాయి. అద్భుత కళా నిర్మాణంతో ఉన్న ఈ ఆలయాన్ని తానీషా కాలంలో అక్కన్న, మాదన్నలు పునరుద్ధరించినట్లు ప్రతీతి. ఆలయంలోని నిర్మాణాలు అష్టాదశంగా (18 సంఖ్య వచ్చేలా) నిర్మించడం విశేషం.శివగంగ నిర్మాణంలోనూ నలువైపులా పద్దెనిమిది మెట్లు నిర్మించారు. ఆలయం చుట్టూ పదహారు శివరూపాలకు శివగంగ మధ్యలోనున్న శివరూపాన్ని రాజుగా పరిగణించినందుకే ఈ ఆలయానికి రాజరాజేశ్వర స్వామి ఆలయంగా పేరు వచ్చింది. సహజంగా శివుడి తల భాగంలో గంగ దేవి ఉంటుంది. ఇక్కడ మాత్రం గంగలోనే శివుడు ఉండడం చేత శివుడి కింది భాగంలోనే రాజరాజేశ్వరీ దేవి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఇక్కడి శివగంగలో పుణ్యస్నానమాచరించిన వారి సమస్త దోషనివారణ జరుగుతోందని భక్తుల విశ్వాసం. శివగంగ రాజరాజేశ్వర ఆలయం చుట్టూ ఘట్టుపల్లి గ్రామంలో వీరాంజనేయ స్వామి ఆలయం .. ఉత్తరదిశలో మంఖాల్‌లో మహంకాళీమాత ఆలయం, శివాలయం కొలువైంది. రావిర్యాలలో జెన్నాయిగూడ శ్రీలక్ష్మీనర్సింహ ఆలయం సిరిగిరిపురంలో శ్రీదేవి, భూదేవి అమ్మవారి ఆలయాలు ఉన్నాయి. ఇక్కడ ఒక శిలేఖనా(ఆయుధాగారం) ఉండేది. ఆలయం ఎదుట రావి, వేప, మేడి వృక్షాలు ఒకే ప్రదేశంలో పెరగడంతో త్రివృక్ష మహత్యంగా పేర్కొంటారు.

అక్కన్న, మాదన్నలు నిర్మాణం.. మొగల్‌ల దాడి

తానీషా నవాబు వద్ద మంత్రులుగా పని చేసిన అక్కన్నమాదన్నలు 1672లో తమ పర్యటనలో భాగంగా శిథిలావస్థలో ఉన్న శివగంగ రాజరాజేశ్వర ఆలయాన్ని పునఃరుద్ధరణకు పూనుకున్నారు. అప్పటి రాజధాని గోల్కొండ కోటకు పశ్చిమ భాగాన 37 కిలోమీటర్ల దూరంలో ఈ ఆలయం ఉంది. శంషాబాద్, పెద్ద గోల్కొండ గ్రామాల మీదుగా అక్కన్న మాదన్నలు ఇక్కడికి చేరుకునేవారట. మహేశ్వరం ఆలయంతో పాటు సమీపంలో కోదండ రామస్వామి ఆలయం, శివగంగ పుష్కరిణి, విష్ణుగంగ, ఆంజనేయస్వామి ఆలయం అక్కన్నమాదన్నలు నిర్మించినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. ఆలయ పునరుద్ధరణకు ఎనిమిదేళ్లు పట్టిందని.. 1677లో శ్రీశైలం దర్శనానికి వెళ్లిన శివాజీ మార్గమధ్యలో రాజరాజేశ్వరస్వామిని దర్శించుకున్నట్లు చరిత్ర చెతుతోంది. ఈ ఆలయంపై 1687లో మొఘల్ సామ్రాజ్యానికి చెందిన ఔరంగజేబు తన సైన్యంతో ఆలయంపై దాడి చేసి ధ్వంసం చేసినట్లు చెబుతుంటారు. నాటి శిథిలాలు ఇప్పటికి ఉన్నాయి. ఆ తర్వాత కాలంలో అనేక మంది చొరవ తీసుకుని ఆలయాన్ని కొద్దికొద్దిగా అభివృద్ధి చేసుకుంటూ వస్తున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,ఐటీ పరిశ్రమల శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే పి.సబితారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, ఇన్‌చార్జి ఎంపీపీ సునీతా నాయక్ వివిధ పార్టీల నేతలు హాజరుకానున్నారు.

ప్రయాణం ఇలా

హైదరాబాద్ నుంచి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ఆలయానికి చేరుకోవడానికి చార్మినార్ నుంచి 253ఎం, 253టి, 253కె, 253హెచ్, సికింద్రాబాద్ నుంచి 8ఏ, 253ఎం, జూబ్లీ బస్సు డిపో నుంచి 253ఎం బస్సు సౌకర్యాలున్నాయి. నగరం నుంచే కాకుండా మహబూబ్‌నగర్, షాద్‌నగర్, కల్వకుర్తి, చేవేళ్ల, రాజేంద్రనగర్, అఫ్జల్‌గంజ్, ఫలక్‌నుమా, ఇబ్రహీంపట్నం డిపోల నుంచి అధికారులు ప్రత్యేక బస్సులను నడిపిస్తున్నారు.

రాజరాజేశ్వరుడి ఉప ఆలయాలు

1.హరిహరేశ్వరుడు
2.మల్లీశ్వరుడు
3.ఆముక్తేశ్వరుడు
4. అఘోరేశ్వరుడు
5. అమరేశ్వరుడు
6. అమతేశ్వరుడు
7. గంగాధరేశ్వరుడు
8. ఇష్టకామేశ్వరుడు
9. ముక్తేశ్వరుడు
10. కాళహస్తీశ్వరుడు
11. ఏకాంబరేశ్వరుడు
12. మణికర్ణికేశ్వరుడు
13. మహానందీశ్వరుడు
14. అమరావతీశ్వరుడు,
15. కలీపతీశ్వరుడు
16 మంగళ గౌరీశ్వరుడు



ఉత్సవాలను విజయవంతం చేస్తాం



ఉత్సవ ఏర్పాట్లు పూర్తి చేశాం. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాం. పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర శాఖల అధికారుల సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నాం. క్యూలో ఉండే భక్తులకు త్వరగా స్వామివారి దర్శన భాగ్యం కల్పించేందుకు దృష్టిసారించాం. ఈ ఏడాది మరింత ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నాం. జబర్దస్త్ టీం సభ్యులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయిస్తున్నాం.

– అల్లె కుమార్, శివగంగ రాజరాజేశ్వర ఆలయ కమిటీ చైర్మన్, మహేశ్వరం

బస్సులో తరలిస్తున్న గంజాయి పట్టివేత

కిలోకి పైగా స్వాధీనం, ముగ్గురి అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ ప్రమోద్‌కుమార్

ఆమనగల్లు: హైదరాబాద్ నుంచి ఆర్టీసీ బస్సులో గంజాయిని తరలిస్తున్న కల్వకుర్తికి చెందిన అఖిలేష్, అతనికి సహకరించిన ఇద్దరిని ఆమనగల్లు పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 1.97 కిలో గంజాయిని, రెండు ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ ప్రమోద్‌కుమార్, ఎస్ఐ బాలరాంలు వివరాలు వెల్లడించారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన అఖిలేష్ హైదరాబాద్ నుంచి కల్వకుర్తికి ఆర్టీసీ బస్సులో వెళుతూ గంజాయిని తీసుకు వెళుతున్నట్లుగా సమాచారం అందింది. మంగళవారం రాత్రి ఆమనగల్లు బస్టాండ్‌లో ఓ బస్సులో తనిఖీ చేసి అఖిలేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి 1.144 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అతనికి సహకరిస్తున్న కల్వకుర్తికి చెందిన సయ్యద్‌నాజర్, చాపల రంజిత్‌లను అదుపులోకి తీసుకుని వారి నుంచి 83 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిని కోర్టులో హాజరు పరచినట్లు సీఐ ప్రమోద్‌కుమార్ తెలిపారు.

పీడీయాక్ట్ నమోదు చేస్తాం

గంజాయి అక్రమ రవాణా చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ప్రమోద్‌కుమార్ హెచ్చరించారు. గంజాయి కేసులలో పట్టుబడిన వారిపై అవసరమైతే పీడీయాక్ట్ నమోదు చేస్తామని ఆయన చెప్పారు. గంజాయి రవాణా చేస్తున్న వారిని పట్టుకున్న ఆమనగల్లు ఎస్ఐ బాల్‌రాం, హెడ్ కానిస్టేబుల్ రజనీకాంత్, సిబ్బంది శివకుమార్, శ్రీను, మహేందర్, రఘు, ప్రతాప్, జగదీశ్, శివకుమార్‌లను శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి, షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామిలు అభినందించారని సీఐ వివరించారు.

ధరణి పోర్టల్‌తో సమస్యలు తీవ్రం

- ధరణి కమిటీ సభ్యుడు ఎం.కోదండరెడ్డి
- కందుకూరు తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష



రైతులతో మాట్లాడుతున్న ధరణి కమిటీ సభ్యుడు కోదండరెడ్డి, కేఎల్ఆర్ తదితరులు

కందుకూరు: గత ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్‌తో రైతుల సమస్యలు పరిష్కారం కాకపోగా మరింత పెరిగాయని, రెవెన్యూ వ్యవస్థను నాశనం చేశారని ధరణి కమిటీ సభ్యుడు ఎం.కోదండరెడ్డి అన్నారు. ధరణి స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా భూ సమస్యలను ఎలా పరిష్కరిస్తున్నారో తెలుసుకోవడానికి బుధవారం తహసీల్దార్ కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్‌తో కలిసి ఆయన సందర్శించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయని భరోసా కల్పించారు. దరఖాస్తులను ఏ విధంగా పరిష్కరిస్తున్నారు? ఎలా చేస్తే త్వరగా పరిష్కరించవచ్చో తహసీల్దార్ గోపాల్‌కు సూచించారు. రైతుల నుంచి దరఖాస్తులను నేరుగా కూడా తీసుకోవాలన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. యూపీఏ హయాంలోనే భూములన్నీ సర్వే చేసి టైటిల్ గ్యారెంటీ ఇవ్వాలని నిర్ణయించారన్నారు. అందుకు అన్ని రాష్ట్రాలకు బడ్జెట్ కేటాయించారన్నారు. ఏపీలో 70 వేల గ్రామాల్లో సర్వేతో పాటు టైటిల్ గ్యారెంటీ పూర్తయిందన్నారు. తెలంగాణలో మాత్రం గత ప్రభుత్వం ఇవేవి పట్టించుకోలేదని విమర్శించారు. దివాళా తీసిన విదేశీ ట్రిస్లా కంపెనీకి ధరణిని అప్పగించారని, దీనికి అప్పటి సీఎం కేసీఆర్, ముఖ్య కార్యదర్శి సవ్యకుమార్ కారణమన్నారు. అప్పటి నిర్ణయంపై విచారణకు ప్రభుత్వం ఆదేశించిందని పేర్కొన్నారు. ధరణితో ఐదున్నర ఏళ్ల రైతులు అవస్థలు పడ్డారని, త్వరలోనే సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2.45లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, మరో 20లక్షల ఎకరాల భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయన్నారు. అర్హులైన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పాలనలో 24 లక్షల ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు అసైన్డ్ చేస్తే, కేసీఆర్ పాలనలో అసైన్డ్ భూములతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిందని దుయ్యబట్టారు. ధరణి సమస్యల పరిష్కారంతో పాటు ధరణి పేరును సైతం మారుస్తామన్నారు. అవసరమైతే కోర్టులకు వెళ్లే అవసరం లేకుండా ప్రభుత్వం ప్రత్యేకంగా ట్రిబ్యూనళ్లు ఏర్పాటు చేయనుందన్నారు. చట్టాలను సవరించి పాత రెవెన్యూ వ్యవస్థను తీసుకొస్తామన్నారు. వారి వెంట టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు ఏనుగు జంగారెడ్డి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఎస్.కృష్ణనాయక్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాణాప్రతాప్‌రెడ్డి, డైరెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణ, రాకేష్‌గౌడ్, మధన్‌పాల్‌రెడ్డి, శ్రీధర్, కృష్ణయ్య, జగన్, సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'పీర్లమాన్యం భూములను కాపాడాలి'



తహసీల్దార్ లలితకు వినతిపత్రం అందిస్తున్న ముస్లిం నాయకులు

ఆమనగల్లు: పట్టణంలో ఉన్న పీర్లమాన్యం భూములను ఆక్రమణదారుల నుంచి కాపాడాలని ఆమనగల్లు పట్టణానికి చెందిన పలువురు ముస్లిం నాయకులు కోరారు. ఆమనగల్లు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లలిత, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వసంతను ఆమనగల్లు పట్టణానికి చెందిన ఎండీ ఫక్రుద్దీన్, ఎండీ ముసామీయాల వారసులు కలిశారు. ఈ సందర్భంగా పీర్లమాన్యం భూములు ఆక్రమణలకు గురికాకుండా చూడాలని వారికి వినతి పత్రాలు అందించారు. ఆమనగల్లు పట్టణంలో 1/1లో 5.18 ఎకరాలు, సర్వే నం.1/2 ఆలో 7.27 ఎకరాలు, సర్వే నం.108, 109, 110, 111లలో పీర్లమాన్యం (మస్రుతి ఇనామ్) భూములు ఉన్నాయని వారు వివరించారు. గత కొన్ని తరాలుగా పీర్లమాన్యం భూములుగా ఉన్న విలువైన భూములను ఇటీవల కొందరు ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. వెంటనే అధికారులు పీర్లమాన్యం భూములను గుర్తించి వాటిని ఆక్రమణలకు గురికాకుండా కాపాడాలని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం అందించిన వారిలో మొయినుద్దీన్, గౌసొద్దీన్, తాహిరొద్దీన్, ఫక్రుద్దీన్, షర్ఫుద్దీన్, రెహానాబేగం, షేక్ హమీద్, షూక్ హాలీ, మొయినుద్దీన్ తదితరులు ఉన్నారు.

మద్యం మత్తులో ఘర్షణ

కత్రతో తలపై కొట్టడంతో వ్యక్తి మృతి

మొయినాబాద్: మద్యం మత్తులో ఇరువురూ ఘర్షణ పడిన సంఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఎస్.రాజుసింగ్(32) పదేళ్ల క్రితం శేరిలింగంపల్లిలోని చిత్రపురి కాలనీకి చెందిన సింగ్ దుర్గా భవానిని ప్రేమించి పెళ్లి చేసుకుని ఇక్కడే ఉంటున్నాడు. రాజుసింగ్ మణికొండలో డాక్టర్ శ్రీనివాసులు వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం రాత్రి రాజుసింగ్‌తోపాటు డాక్టర్ ఇంట్లో పనిచేసే హనుమంతు, అభిషేక్‌లు పని నిమిత్తం ఫాంహౌస్‌కు వెళ్లారు. అనంతరం అక్కడ రాజుసింగ్, అభిషేక్ మద్యం తాగి గొడవ పడ్డారు. అభిషేక్ కర్రతో కొట్టడంతో రాజుసింగ్ తలకు తీవ్ర గాయమైంది. వెంటనే ఆయనిని స్థానికంగా ఓ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం నిమ్స్‌కి మార్చారు. రాజుసింగ్ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

మొక్కజొన్నలో గంజాయి సాగు



సుధీర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఎస్ఓటీ పోలీసుల దాడి, కేసు నమోదు

శంకర్‌పల్లి: మొక్కజొన్న పంటలో గంజాయి మొక్కలు సాగు చేసిన వ్యవసాయ పొలంలో రాజేంద్రనగర్ ఎస్ఓటీ, స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం దాడులు నిర్వహించారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. శంకర్‌పల్లి మండలంలోని రావులపల్లి కలాన్ గ్రామంలో రైతు సుధీర్ మొక్క జొన్న చేనులో గంజాయి మొక్కలు సాగు చేస్తున్నారన్న సమాచారంతో గంజాయి తోటపై దాడులు నిర్వహించామన్నారు. ప్రభుత్వం గంజాయిని నిషేధించినా రైతు మొక్కజొన్న పంటలో యథేచ్ఛగా గంజాయి మొక్కలను పెంచుతున్నారనే సమాచారంతో దాడులు చేయడంతో వందల సంఖ్యలో గంజాయి మొక్కలు కనిపించాయని తెలిపారు. మొక్కజొన్న పంటలో పెంచిన గంజాయి మొక్కలను గుర్తించి కేసును చేవెళ్ల ఎక్సైజ్ పోలీసులకు అప్పగించామని, ఈ మేరకు ఎక్సైజ్ సీఐ శ్రీలత కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అలీ పాషా సరెండర్

తుర్కయంజాల్: పురపాలక సంఘంలో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఎస్కే అలీ పాషాను డీటీసీపీ ప్రధాన కార్యాలయానికి బుధవారం సరెండర్ చేసినట్లు కమిషనర్ బి.సత్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అలీ పాషా విధులలో నిర్లక్ష్యం వహించడం, పలు ఆరోపణలు రావడంతో చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజాసమస్యలే పరిష్కారంగా ఉద్యోగులు పనిచేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.

నూతన సీఐకి సత్కారం



సీఐ ప్రమోద్‌కుమార్‌ను సత్కరిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

ఆమనగల్లు: ఆమనగల్లు సీఐగా బాధ్యతలు స్వీకరించిన ప్రమోద్‌కుమార్‌ను బుధవారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో సత్కరించారు. పోలీసుస్టేషన్‌లో సీఐ ప్రమోద్‌కుమార్‌ను జెడ్పీటీసీ మాజీ సభ్యులు శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో నాయకులు జగన్, కృష్ణనాయక్, అలీం, శ్రీశైలం, ఫరీద్, మహేశ్, ఖాదర్, కరీం, నాజర్ తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాలతో అప్రమత్తత

శంకర్‌పల్లి డిటెక్టివ్ సీఐ నాగరాజు



ప్రయాణికులతో మాట్లాడుతున్న డిటెక్టివ్ సీఐ నాగరాజు

శంకర్‌పల్లి: ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని శంకర్‌పల్లి డిటెక్టివ్ సీఐ నాగరాజు అన్నారు. బుధవారం శంకర్‌పల్లి ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో దొంగలతో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అనుమానితులు ఎవరు కనిపించినా 100 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల్లో వచ్చే లింక్‌లను క్లిక్ చేయకూడదన్నారు. మైనర్‌లకు ద్విచక్రవాహనాలను ఇవ్వకూడదని హెచ్చరించారు. ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో పక్క ఇంటి వారికి గాని, పోలీసులకు గాని సమాచారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

లాల్‌పహాడ్‌లో దొంగల హల్‌చల్

దాదాపు రూ.3 లక్షల వరకు నగదు చోరీ



చోరీకి గురైన దుకాణాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలం లాల్‌పహాడ్ గ్రామంలో మంగళవారం రాత్రి దొంగల్ హల్‌చల్ చేశారు. నాలుగు షాపుల తాళాలు పగులగొట్టి నగదుతో పాటు వస్తువులు దొంగిలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆయా షాపుల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలకు సంబంధించిన హార్ట్ డిస్కులు సైతం ఎత్తుకెళ్లడం విశేషం. గ్రామంలోని శ్రీనివాస ఫర్టిలైజర్స్‌లో రూ.1.20లక్షలు, తిరుమల శ్రీనివాస ఫర్టిలైజర్స్‌లో రూ.1.50 నగదును దొంగిలించారు. అదేవిధంగా ఓ కిరాణం దుకాణం, ఆన్‌లైన్ సెంటర్‌లో కొంతవరకు నగదును దొంగిలించారు. ఈ విషయమై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై సక్రమ్ తెలిపారు.

భవనం మీదనుంచి పడి కూలీ దుర్మరణం

- మృతుడు ఛత్తీస్‌గఢ్ నివాసి
- ఆదిబట్ల పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఘటన



బ్రిజేష్‌వర్మ మృతదేహం

ఇబ్రహీంపట్నం రూరల్: నిర్మాణంలో ఉన్న భవనం మీద నుంచి జారి పడి ఓ వలస కూలీ దుర్మరణం చెందాడు. ఈ సంఘటన ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆదిబట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి కథనం ప్రకారం.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన బ్రిజేష్‌వర్మ, కళావతి దంపతులు ఐదు నెలల క్రితం హైదరాబాద్‌కు బతుకుదెరువు కోసం వచ్చారు. రెండు నెలల నుంచి ఆదిబట్ల టీసీఎస్ సమీపంలో ఉన్న వైపీఆర్ కమాన్‌లోని ఓ కాంట్రాక్టర్ వద్ద మేస్త్రీ పని చేస్తున్నాడు. రోజు లాగే మంగళవారం పని కోసం వెళ్లి రెండో అంతస్తులో రేలింగ్ పని చేస్తున్నాడు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో బ్రిజేష్‌వర్మ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు రేలింగ్ కూలి కిందపడిపోయాడు. తలకు తీవ్ర గాయం అయ్యింది. వెంటనే స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. బ్రిజేష్‌వర్మ (32) మృతి చెందాడని వైద్యులు నిర్ధారించడంతో ఉస్మానియా ఆస్పత్రికి మృతదేహాన్ని తరలించారు. మృతుడి భార్య కళావతి ఫిర్యాదు మేరకు పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. నేడు ఉస్మానియా ఆస్పత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించనున్నట్లు సీఐ రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. మృతుడి కుటుంబానికి పరిహారం ఇవ్వాలని కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. దీంతో రూ.5 లక్షలు పరిహారం మృతుడు బ్రిజేష్‌వర్మ కుటుంబానికి అందించినట్లు తెలిసింది. కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పనిచేసే ప్రదేశంలో భవన నిర్మాణ కార్మికులకు ఎలాంటి రక్షణ పరికరాలు లేకపోవడం గమనార్హం.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

రిటైర్డ్ జడ్జి సాంబశివరావు



లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

చేవెళ్ల: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని రిటైర్డ్ జడ్జి సాంబశివరావు అన్నారు. చేవెళ్ల కోర్టు ఆవరణలో బుధవారం లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ముందుకెళ్లాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగించే వారిపై చర్యలు తప్పవన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం అన్నారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్‌లో 31 కేసులు పరిష్కరించి రూ.50,500 జరిమానా విధించారు. కార్యక్రమంలో చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశం, ఎస్సై విఠల్‌రెడ్డి, కానిస్టేబుళ్లు కవిత, శ్రీశైలం, శ్రీనివాస్, పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

భవనం పైనుంచి దూకి..

నిజాంపేట్: చదువుకోవాలని తండ్రి మందలించడంతో మనస్తాపానికి లోనైన ఓ విద్యార్థిని భవనం పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. వివరాల్లోకి వెళితే ప్రగతినగర్ సాయి కీర్తి లేఅవుట్‌లోని ధర్మపురి దొరవారి అపార్ట్‌మెంట్‌లోబాపిరాజు వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. అతడి కుమార్తె కృష్ణవేణి(19) ఇంటర్ ఫెయిలైంది. గత రెండేళ్లుగా తప్పిపోయిన సబ్జెక్టుల పరీక్షలు రాస్తుంది. ఈ నెల 15, 18 తేదీల్లో పరీక్షలకు హాజరు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మంగళవారం తండ్రి బుద్ధిగా చదువుకుని పాస్ కావాలని సూచించాడు. దీంతో మనస్తాపానికి లోనైన కృష్ణవేణి అపార్ట్‌మెంట్ పైనుంచి దూకింది.

సీలింగ్ భూమిలో ప్రీ కాస్ట్ ప్రహరీ!

నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్?



చేతులు మారిన సీలింగ్ భూమి

నందిగామ: మండల కేంద్రంలోని సీలింగ్ భూమికి రిజిస్ట్రేషన్ చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి.. నందిగామ గతంలో మహబూబ్‌నగర్ జిల్లా ఉమ్మడి కొత్తూరు మండలంలో జీపీగా ఉండేది. అనంతరం కొత్త మండలంగా ఏర్పాటు కావడంతో పాటు రంగారెడ్డి జిల్లా పరిధిలోకి వచ్చింది. ఇదిలా ఉండగా గ్రామ శివారు బైపాస్ రోడ్డు సమీపంలోని సర్వే నంబర్ 621/3లో ఉన్న 1.27 ఎకరాల సీలింగ్ భూమి స్థానిక రైతు మంగళి లింగమయ్య పేరున ఉంది. 9011/2005 డాక్యుమెంటు ద్వారా వర్కల శ్రీదేవి దీన్ని కొనుగోలు చేశారు. అప్పట్లో కొనుగోలు చేసిన భూమికి ఇటీవల ప్రీ కాస్ట్ ప్రహరీ నిర్మించి, గేటు ఏర్పాటు చేశారు. ఈ విషయం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం సుమారు రూ.6 కోట్ల విలువైన సీలింగ్ భూమికి సంబంధించి క్రయవిక్రయాలు ఎలా జరిగాయనే విషయమై చర్చ సాగుతోంది. ఈ విషయమై తహసీల్దార్ రాజేశ్వర్‌ను అడగగా తాను ఇటీవలే విధుల్లో చేరానని.. నందిగామ మండలం కాకముందు.. షాద్‌నగర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ జరిగినట్లు తెలుస్తోందన్నారు. పూర్తి వివరాలు తెలుసుకుని ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.

సీలింగ్ భూములకు రక్షణ కల్పించండి

తహసీల్దార్‌కు రైతుల విజ్ఞప్తి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

అబ్దుల్లాపూర్‌మెట్: తమ ఆధీనంలో ఉన్న సీలింగ్ భూములను ఆక్రమించుకునేందుకు కొంతమంది ప్రయత్నిస్తున్నారని, వారి నుంచి భూములను కాపాడి తమకు న్యాయం చేయాలని మండలంలోని పిగ్లీపూర్ గ్రామానికి చెందిన రైతులు తహసీల్దార్ రవీందర్ దత్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బుధవారం సీలింగ్ రైతులు మాట్లాడుతూ.. పిగ్లీపూర్ రెవెన్యూ సర్వేనంబర్‌లోని 17లో ఉన్న 116 ఎకరాల సీలింగ్ భూమిలో 17/3 నుంచి 17/18 వరకూ ఉన్న నంబర్లను కేటాయించారు. పిగ్లీపూర్, బాటసింగారం గ్రామాలకు చెందిన సుమారు 18 మంది రైతులకు 1978–79లో అప్పటి ప్రభుత్వం పహాణీల్లో పేర్కొన్నదని తెలిపారు. ఆకులగుట్టకు ఆనుకుని ఉన్న సీలింగ్ భూమిలో తామంతా వర్షాధారిత పంటలను సాగుచేసుకోవడంతో పాటు పశువులను మేపుకొంటూ భూమిని ఆధీనంలోనే ఉంచుకున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం పాసుపుస్తకం కూడా మంజూరు చేసిందని, నేటికీ ప్రభుత్వ రికార్డుల్లో తమ పేర్లు ఉన్నాయని గుర్తు చేశారు. గత కొంత కాలంగా స్థానికంగా ఉండే కొంతమంది అంగబలం, అర్థ బలంతో బెదిరింపులకు పాల్పడూ తమ సీలింగ్ భూములను ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారన్నారు. ఆకులగుట్ట ప్రాంతంలో ప్రభుత్వం రైతులందరికీ కేటాయించిన సీలింగ్ భూమిని పూర్తిస్థాయిలో సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేసి తమ భూములకు రక్షణ కల్పించాలని తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు.

కొలువుల సాధనలో 'స్వాతి'ముత్యం

- ఏకకాలంలో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు
- సత్తా చాటిన నేనావత్ స్వాతి



మహేశ్వరం: ఆశయ సాధన ముందు ఆర్థిక ఇబ్బందులు తలొగ్గాయి.. పట్టుదలను నమ్ముకుని ఇష్టంగా చదివి.. ఏక కాలంలో మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారు మహేశ్వరం మండలం కావలోని బాయితండాకు చెందిన నేనావత్ స్వాతి. నల్గొండ జిల్లా దేవరకొండ డివిజన్ నేరడికొమ్ము మండలం పడమటితండాకు చెందిన జీజాబాయి– లక్ష్మణ్‌నాయక్‌ల కుమార్తె స్వాతి. ఈమెకు 2017లో కావలోని బాయి తండాకు చెందిన గణేశ్‌నాయక్‌తో వివాహమైంది. వీరికి ఒక బాబు ఉన్నాడు. చిన్ననాటి నుంచి కష్టపడి చదువుకున్న స్వాతి భర్త గణేశ్ ప్రోత్సాహంతో, కుటుంబ బాధ్యతలు మోస్తూనే ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమయ్యారు. ఇటీవల విడుదలైన పోటీ పరీక్షల ఫలితాల్లో మూడు ఉద్యోగాలు (జూనియర్ కళాశాల రసాయన శాస్త్ర అధ్యాపకురాలిగా, పీజీటీ– ఫిజికల్ సైన్స్, టీజీటీ– ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలిగా) సాధించారు. స్వాతి తల్లిదండ్రులు కూలీపనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. భర్త గణేశ్‌నాయక్ ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. తల్లిదండ్రులు, భర్త సహకారంతో తాను మూడు ఉద్యోగాలు సాధించానని స్వాతి తెలిపారు. చిన్నప్పటి నుంచి పడిన కష్టానికి ఫలితం లభించిందని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం పీహెచ్‌డీ చేస్తున్నానని తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

PLOT FOR SALE

■ షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీసైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. [H-799912]

■ హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కౌడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. 9030591797. [H-787939]

■ Nest Infra Developers, ఔషాపూర్ & బీబీ నగర్‌లలో With RERA HMDA ప్లాట్లు అమ్మకానికి కలవు, బ్యాంక్ లోన్ కలదు, సంప్ర: 9553161615. [H-801676]

■ VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 6 కి.మీ. బందరు రోడ్డు, గన్నవరం, నున్న నూజివీడు రోడ్డులో కంచికచర్ల దగ్గర ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 16,500/- సంప్ర : © 97033 13505 [B-220]

■ Ameenpur, Maruthi Nagar, Ward 24, H.No: 14-46, E/S 30' Feet Road, 665 Sq.yds Plot No's 104 B & 105 B with Room & Compound Wall Call: 8019729654 [H-799771]

Services

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739. [H-799709]

BUSINESS OFFER

■ మీ బంగారం తాకట్టులో ఉందా. వడ్డీ చెల్లించలేకపోతున్నారా. ఎటువంటి ఫైనాన్స్‌లో ఉన్నా బంగారాన్ని విడిపించి ఈరోజు మార్కెట్ ధరకే కోనబడును. ఫోన్: 9550606222. [H-787736]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Tembur Jagadamba, W/o Tembur Shanta Rao, R/o H.No: 5-5-36-332/169/A, AVB Puram Kukatpally, Hyd - 500072, Changed my earlier name is Karanam Lakshmi to Tembur Jagadamba. For all future purpose. [HA-31657]

■ I, Chalamala Naresh S/o, Chalamalla Ankulaiah R/o P. No: 175, Road No.11, Hasthinapuram Ext Colony, Hasthinapuram, L B Nagar Karmanghat, Rachakonda, Rangareddy, Telangana-500079, have changed my name to CHALAMALLA NARESH. [DA-32838]

■ I, Saladi Sishir, S/o Saladi Shiva Krishna, Mother Name: Miriyala Kamakshi R/o 37/32, Rajeev Gruha Kalpa, Nizampet, Qutbullapur, Medchal Malkajgiri, TS 500090, I have changed my earlier name from Saladi Sishir sai to Saladi Sishir as per certificates. For all future purposes. [HA-31656]

OLD AGE HOME

■ నారీ వృద్ధుల కోసం మరియు భార్యాభర్తల కోసం 24 గం. A/C & N/C గదులు అటాచ్డ్ బాత్‌రూమ్ ఫర్నీచర్‌తో మేడిపల్లి హైవే ఉప్పల్ & Ecil. 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 9515474083 / 9700006699. [H-788146]

TOURS & TRAVELS

■ SVS టూర్స్ & ట్రావెల్స్ వైష్ణోదేవి, నేపాల్, నర్మదా పుష్కర్, చార్‌ధామ్, అమర్‌నాథ్, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్ యాత్రలకొరకు సంప్ర: 9030123243 / 7386579123. [H-799761]

Wanted

■ అన్నపూర్ణ హోమ్‌కేర్ 24 గం॥ ఇంట్లోనే ఉండి వంట పని, కేర్ టేకర్స్,పేషెంట్‌కేర్, పెద్దవారికి సేవ చేయడానికి ఆయాలు, హెల్పర్స్, స్త్రీ/పురుషులు కావలెను. జీతం : 16000/- to 30000/- రూమ్+మీల్స్ ఫ్రీ. 9390427694 [H-788071]

■ ఉప్పల్ డిపో వద్ద మా ఫార్మా కంపెనీని ఇండిపెండెంట్‌గా ఆఫీస్ నడపగల క్లర్క్ విత్ కంప్యూటర్ ఆపరేటర్, టూరింగ్ సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. Ag: 40 ఆపైన. ఫోన్: 7989823219. [H-801549]

■ Biryani & Fast Food లో అనుభవం కలిగిన మాస్టర్ + అసిస్టెంట్ కావలెను. Location: Kondapur, HYD. ఫోన్: 7842291059. [H-801491]

■ అ॥సె॥సూపర్‌వైజర్స్ కా॥. Sal: 15-20K, 8Hrs, ESI, PF+ ఫుడ్ ఫ్రీ+గ్రాట్యువిటీ, కార్ డ్రైవింగ్ తెలిస్తే సెక్యూరిటీకి అదనపు శాలరీ. Ph: 9492883231. Nr. IDA, బొల్లారం, బాచుపల్లి. [HA-13609]

■ J గ్రూప్ (రియల్ ఎస్టేట్) నందు పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను Q: SSC, Inter. Sal+ Incentives+ కమిషన్. Ph: 9848899928 [HA-96788]

■ హరేకృష్ణ హోం కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18k ఫోన్: 9640258899 / 9640468899. [H-799851]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడి సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, వాచ్‌మెన్‌లు, భార్యాభర్తలు కావలెను. ఫోన్: 9391036931, 9246585901. [HA-13601]

■ Urgent Required Marketing Executives Good Understanding for Market Research & Techniques Qly: inter (with 2 Wheeler Must) Secunderabad Call: 9502126738 / 7799449448 [H-804812]

■ Need Rtd. Govt / Pvt Employees, Homemakers for Kotak. P/F Jobs. 35K pm Inc+ Foreign Trips. PH: 6304994315. [HA-96815]

■ Micromap Electronic Systems Pvt. Ltd. Walk-In-Interview on 09.03.2024 at 10 AM onwards Sales Executives: 2, MBA or Graduate with 2 year Experience. Engineer (B.Tech / Diploma - ECE or similar background) 2, Technicians (ITI or similar background) : 4, Office Co-ordinator (Female) Any Graduate : 1 Note: Must have good communication skills in Telugu, English and Hindi Salary as per Company norms Call us at: 9119990765 www.micromaponline.com Mail ID: hrd@micromaponline.com [HA-13297]

■ Wanted Marketing Executives. AHARA Condiments, Nadergul. SEND CV to aharacondiments@gmail.com CALL: 9567961385 / 9959977727 [H-804814]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు — జోన్ సెంటర్స్

క్లాసిఫైడ్స్ 3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహిదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9912225453
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-3-1491, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34 Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453